SK1 NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 153 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 22-08-2026


## కేంద్ర మంత్రికో నీతి..
# మీ తండ్రీ కుమారులకో నీతా?

### మహిళలకు వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు: వైఎస్ జగన్

- విద్యాశాఖ మంత్రి లోకేశ్ తక్షణం రాజీనామా చేయాల్సిందే : వైఎస్ జగన్
- తప్పు ఒప్పుకుంటారు గానీ సీబీఐ ఎంక్వైరీ ఎందుకు వేయరు?
- పరీక్షా పత్రం రూపొందించేది, పరీక్ష నిర్వహించేది ఒక్కరేనా?
- ఈ రెండు బాధ్యతలు ఒకే వ్యక్తి నిర్వహించిన చరిత్ర ఎన్నడూ లేదు



శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలకు వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు తెలిపారు. "నా అక్క చెల్లెమ్మలందరికీ వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు. మిగతా 2లో

## అటవీ భూములను ప్రతి అంగుళం పరిరక్షించాలి



కర్ణాటక అటవీశాఖ అనుసరిస్తున్న తరహాలో అత్యాధునిక సాంకేతిక పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా రాష్ట్రంలోని అటవీ భూమిని ప్రతి అంగుళం పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర అటవీశాఖ బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి, అక్కడి అటవీ ఐటీ విభాగం అనుసరిస్తున్న విధానాలను అధ్యయం చేసి, పూర్తి వివరాలతో నివేదికను అందించింది.

కర్ణాటక అటవీశాఖ అనుసరిస్తున్న తరహాలో అత్యాధునిక సాంకేతిక పరిపాలన వ్యవస్థను అందుబాటులోకి తేవడం ద్వారా మిగతా 2లో

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి
# ఇంకా తేరుకోలేకపోతున్నాను

### షావుకారు జానకి మృతిపట్ల లోకేశ్ సంతాపం

- విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన
- ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య
- పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం



పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి మిగతా 2లో

## ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి



- ఈ నెల 24న ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్
- తన క్యాంప్ కార్యాలయంలో బంద్ పోస్టర్ ను ఆవిష్కరించిన జగదీశ్ రెడ్డి
- ఆటో కార్మికుల రక్షణకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 24న చేపట్టబోయే ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ పోస్టర్‌ను బీఆర్‌టీయూ నాయకులు, మిగతా 2లో

## అందరిపై వరలక్ష్మీ దేవి
# ఆశీస్సులు ఉండాలి

### షావుకారు జానకి.. మన మనసుల్లో నిలిచిపోతారు : సీఎం చంద్రబాబు

- 12 ఏళ్లయినా విభజన అసంపూర్ణమే: బాబు
- అందరినీ ఆకట్టుకున్న సమష్టి నినాదం
- వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష
- పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న సీఎం
- కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు
- వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
- 'అలనాటి ప్రముఖ నటి షావుకారు జానకి(94) ఆకస్మిక మరణం నాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన షావుకారు జానకి భౌతికంగా మనకు దూరం అయినా ఆమె నటించిన పాత్రల ద్వారా చిరస్థాయిగా మన మనసుల్లో నిలిచిపోతారు. షావుకారు జానకి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాను.



వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా తన సందేశాన్ని పంచుకున్నారు ."వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. సిరిసంపదలు, సౌభాగ్యానికి అధిదేవత అయిన వరలక్ష్మీ దేవి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడిపంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా, సమృద్ధిగా మిగతా 2లో

## 'డైవర్షన్ కోసమే మరోసారి తెరపైకి వివేకా కేసు'



- డీఎస్సీ అక్రమాలు, పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటన, సుగాలి ప్రీతి తల్లి వీల్‌చైర్ యాత్రను అడ్డుకోవడం, అధికార పార్టీ ఎంపీ కుమారుడు కారు నడుపుతూ యువతిని ఢీకొట్టి చంపిన ఘటన వంటి దారుణమైన అంశాలపై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వివేకా హత్య కేసును మరోసారి తెరపైకి తెచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు.
- ఆ దిశలోనే తొలిసారి ఈడీని రంగ ప్రవేశం చేయించి, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో సోదాలు చేయిస్తున్నారని ఆయన తెలిపారు.

డీఎస్సీ అక్రమాలు, పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటన, సుగాలి ప్రీతి తల్లి వీల్‌చైర్ యాత్రను అడ్డుకోవడం, అధికార పార్టీ ఎంపీ కుమారుడు మిగతా 2లో

## కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం

- ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ
- యుద్ధ ప్రభావంతో ఇంధన ధరలు పెరగవచ్చని అంగీకారం
- ఇరాన్ నౌకా, వైమానిక శక్తి బలహీనపడిందని వ్యాఖ్య
- ఇరాన్ అణ్వాయుధం పశ్చిమాసియాకు ముప్పు అని హెచ్చరిక



ఇరాన్‌కు చెందిన కీలక జలమార్గాలపై అమెరికా ఇప్పటికే గణనీయమైన నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. మిగతా 2లో

## రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

- ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు
- న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు
- సెప్టెంబర్‌లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం
- సదరన్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. మిగతా 2లో

## నాకు స్వాగతం పలుకుతున్నారేమో అనుకున్నా!



- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య
- తొలి రోజు అనుభవం ఒక పీడకల అంటూ వ్యాఖ్యలు
- పెద్దల సభలో వైసీపీ సభ్యులు గద్దల్లా వ్యవహరించారని విమర్శలు
- దళిత ఛైర్మన్‌ను అవమానిస్తూ సభా గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం
- మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలతో నిరుద్యోగులను భయపెడుతున్నారని వెల్లడి

శాసనమండలిలో తన తొలిరోజు అనుభవం ఓ పీడకలలా మిగిలిపోయిందని, పెద్దల సభలో వైసీపీ సభ్యులు "పెద్దల్లా" కాకుండా "గద్దల్లా" వ్యవహరించి సభా గౌరవాన్ని మంటగలిపారని నూతన ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించి, చట్టాలను సమీక్షించాల్సిన మండలిలో నినాదాలు, గందరగోళంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మిగతా 2లో

## కృష్ణా జలాల్లో న్యాయమైన
# వాటా దక్కాల్సిందే

### నీటి ప్రాజెక్టులకు నిధులివ్వండి

- రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి చర్చలే కీలకమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు.
- మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
- తెలంగాణ సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించి వాటి పరిష్కార చర్యలను సూచించారు. రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చలకే పరిమితం చేయకుండా నిర్ణయాలు తీసుకుని వేగంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.
- కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రత్యేక ప్రయోజనాలను కోరడం లేదని, ఇప్పటికే ఏర్పాటైన న్యాయపరమైన వ్యవస్థల ద్వారా రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటానే కోరుతున్నామని భట్టి స్పష్టం చేశారు.
- కృష్ణా జలాల వంటి అంశాలు ట్రిబ్యునల్‌కు వెళ్లకుండా, కమిటీ అవసరం లేకుండా, మరో దఫా ఉత్తర ప్రత్యుత్తరాలు లేకుండానే పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు.
- పాలమూరు--రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల అంశాలను ఏర్పాటు చేసిన న్యాయ ప్రక్రియ ద్వారానే పరిష్కరించాలన్నారు.



రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికి చర్చలే కీలకమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించి వాటి పరిష్కార చర్యలను సూచించారు. రాష్ట్రాల మధ్య సమస్యలను చర్చలకే పరిమితం చేయకుండా నిర్ణయాలు తీసుకుని వేగంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రత్యేక ప్రయోజనాలను కోరడం లేదని, ఇప్పటికే ఏర్పాటైన న్యాయపరమైన వ్యవస్థల ద్వారా మిగతా 2లో

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది



- కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నాయన్న నారాయణ
- సీఎం తప్పులు చేయకుండా ఉంటేనే మంత్రుల్లో భయం ఉంటుందని వ్యాఖ్య
- కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్న సీపీఐ నేత

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మిగతా 2లో

## కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం

త్వరలో పూర్తి నియంత్రణ తమ చేతికి వస్తుందని అన్నారు. అదే సమయంలో ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయనివ్వబోమని మరోసారి స్పష్టం చేశారు. మాజీ వ్యక్తిగత న్యాయవాది మైఖేల్ కోహెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ జలమార్గాల గురించి మాట్లాడుతున్నారన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పలేదు. ఇరాన్‌పై సైనిక చర్యల కారణంగా అమెరికన్లకు పెట్రోల్, ఇంధన ధరలు కొంత పెరగవచ్చని కూడా అంగీకరించారు. అయినా ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేయకుండా అడ్డుకోవడం మరింత ముఖ్యమని చెప్పారు. ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం తీవ్రంగా బలహీనపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి కీలక నాయకులు కూడా లేకపోవడంతో చర్చల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం కష్టంగా మారిందన్నారు. ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యం భారీగా దెబ్బతిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, కరెన్సీ విలువ పడిపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇరాన్ అణ్వాయుధం తయారుచేసే దశకు కేవలం రెండు వారాల దూరంలో ఉందని తమకు సమాచారం ఉందని ట్రంప్ చెప్పారు. అందుకే ఇరాన్ అణు కేంద్రాలపై బీ-2 బాంబర్లతో దాడి చేశామని తెలిపారు. ప్రతి బాంబు లక్ష్యాన్ని ఛేదించిందని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉంటే ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలకు భారీ ముప్పు ఉండేదని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్ భద్రతలో తన పాత్ర కీలకమని కూడా వ్యాఖ్యానించారు.

## రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, కేరళ వి.డి.సతీశన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు.

## నాకు స్వాగతం పలుకుతున్నారేమో అనుకున్నా!

శుక్రవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కౌన్సిల్‌లో వైసీపీ సభ్యుల తీరు తనను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందన్నారు. ముందుగా, తనను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆమోదం తెలిపిన గవర్నర్‌కు వర్ల రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు సభ వాయిదా పడగా, ఎమ్మెల్సీగా కార్యకలాపాల్లో పాల్గొనేందుకు నిన్న తొలిసారి సభలో అడుగుపెట్టానని చెప్పారు. సభలోకి అడుగుపెట్టగానే పెద్ద ఎత్తున గందరగోళం కనిపించింది. కొత్త సభ్యుడిగా నాకు స్వాగతం పలుకుతున్నారేమో అని తొలుత భావించాను. కానీ, కాసేపటికే వైసీపీ సభ్యులు సభా కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని అర్థమైంది. ఛైర్మన్ మోషేన్ రాజు ఆసీనులై ఉండగా, ఆయనకు ఇరువైపులా నిలబడి, ముఖానికి అడ్డంగా ప్లకార్డులు పెట్టి, మైక్రోఫోన్ లాక్కొని పెద్దగా నినాదాలు చేశారు. వారి ప్రవర్తన చూసి తీవ్రంగా కలత చెందాను" అని తన తొలిరోజు అనుభవాన్ని వివరించారు. దళిత వర్గానికి చెందిన ఛైర్మన్ మోషెన్ రాజును వైసీపీ సభ్యులు ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నారని రామయ్య ఆరోపించారు. "ఒక దళిత నాయకుడు ఆ స్థానంలో కూర్చొని సభను నడపడం వారికి ఇష్టం లేదా? ఆయన వయసును, హోదాను కూడా గౌరవించడం లేదు. ఇది పెద్దల సభ ఔన్నత్యాన్ని దెబ్బతీయడమే. పెద్దరికం వయసుతో రాదు, ప్రవర్తనతో వస్తుంది. 25 ఏళ్ల యువకుడు కూడా తన నడవడికతో పెద్దమనిషి అనిపించుకోవచ్చు. కానీ, మండలిలో వైసీపీ సభ్యుల తీరు అల్లరి మూకలను తలపిస్తోంది" అని మండిపడ్డారు. ఈ గందరగోళం వెనుక వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహం ఉందని వర్ల రామయ్య సంచలన ఆరోపణలు చేశారు. "సభలో ఎవరు ఎంత గట్టిగా అరిచారు, ఎవరు ఛైర్మన్‌ను ఎంతలా అడ్డుకున్నారు అని సెల్ఫీలు, వీడియోలు తీసుకుని జగన్‌కు పంపుతున్నారు. దానికి ఆయన 'వెరీ గుడ్, యూ ఆర్ పాస్డ్' అని ప్రోత్సహిస్తున్నారు. సభను అడ్డుకోవడానికే జగన్ వారిని పంపించారా? ఇది ప్రజాస్వామ్యమా?" అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ పై ఈర్ష్య, ద్వేషంతోనే వైసీపీ నేతలు సభలో అసభ్యకర సైగలు చేస్తూ, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 169, 171 ప్రకారం మండలి ఒక సమీక్షా సభ అని, చట్టసభ చేసిన బిల్లులను లోతుగా పరిశీలించి సూచనలు చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. అలాంటి సభను వ్యక్తిగత కక్ష సాధింపులకు వేదికగా మార్చడం దుర్మార్గమన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోంది

కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో సవతుల పోరు నడుస్తోందని అన్నారు. కాంగ్రెస్ నేతల అంతర్గత కలహాల వల్ల రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, ఏ తప్పూ చేయకుండా ఉంటేనే మంత్రులు, కిందిస్థాయి అధికారుల్లో భయం ఉంటుందని చెప్పారు. 22ఏ భూముల నిబంధనను కొందరు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామి కాదని, ఎన్నికలలో కేవలం సీట్ల సర్దుబాటు మాత్రమే చేసుకున్నామని చెప్పారు. అంతే కాకుండా తమ సూచనలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో పలువురు నేతల మధ్య విభేదాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇటీవల పరకాల ఎమ్మెల్యే టికెట్ తనదే అంటూ కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలతో పార్టీలో కుదుపులు మొదలయ్యాయి. అంతేకాకుండా ఆమె సీఎం రేవంత్ పైనే నేరుగా అవినీతి ఆరోపణలు, విమర్శలు చేశారు. మరోవైపు తుంగతుర్తిలో రాజగోపాల్ రెడ్డి, మందుల సామేలు మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. వీటితో పాటు వనపర్తి కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్సెస్ కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డి మధ్య వార్ నడుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలు తీవ్రమవుతున్నాయని, నాయకుల మధ్య సవతుల పోరు నడుస్తోందని సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతల అంతర్గత విభేదాల కారణం వల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటోందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడా తప్పులు చేయకుండా నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడే మంత్రులు, కిందిస్థాయి అధికారులలో భయం ఉంటుందని నారాయణ పేర్కొన్నారు. సీఎం ఇప్పటికైనా రాజకీయాలను పక్కనపెట్టి పూర్తిస్థాయిలో పాలనపైనే దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో నిషేధిత 22ఏ భూముల నిబంధనలను కొందరు అధికారులు, నాయకులు దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు పాలిటెక్నిక్ విద్యార్థులు నిరసనలు, ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయమన్నారు.

## ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ ను విజయవంతం చేయండి

ఆటో డ్రైవర్లతో కలిసి సూర్యాపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈ-ఆటోలను కేటాయించే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని, ఆటో కార్మికుల రక్షణకు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ఇంధన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచడంతో పాటు ఓలా, ఉబర్, రాపిడోలకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే సొంతంగా యాప్‌ను ప్రారంభించాలని సూచించారు. బైక్ టాక్సీల అక్రమ రవాణాను అరికట్టాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు వారిని ఈ-చలాన్ల నుంచి మినహాయించాలని కోరారు. హైదరాబాద్‌లో ఇతర జిల్లాల ఆటోల అక్రమ రవాణాను అరికట్టాలని, వాహన సారథి లైసెన్స్ విధానాన్ని కొనసాగిస్తూ జీవో 60 ప్రకారం రేడియం స్టిక్కరింగ్ నుంచి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు ప్రమాద బీమాతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా వర్తింపజేయాలని, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 24న నిర్వహించే బంద్‌కు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## 'డైవర్షన్ కోసమే మరోసారి తెరపైకి వివేకా కేసు'

కారు నడుపుతూ యువతిని ఢీకొట్టి చంపిన ఘటన వంటి దారుణమైన అంశాలపై రాష్ట్ర ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. వాటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వివేకా హత్య కేసును మరోసారి తెరపైకి తెచ్చారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆక్షేపించారు. ఆ దిశలోనే తొలిసారి ఈడీని రంగ ప్రవేశం చేయించి, వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో సోదాలు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. దాని వల్ల ఏదో విజయం సాధించినట్లు ఎల్లో మీడియా విష ప్రచారం చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన గడికోట శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు. ప్రెస్‌మీట్‌లో ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..:డీఎస్సీ అక్రమాలపై నాలుగు రోజులుగా సీబీఐ విచారణ కోరుతున్నాం. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? గత ప్రభుత్వంలో గ్రూప్-1 అవకతవకలు జరిగాయని మీరు ఆరోపిస్తున్నారు కదా.. వాటిపై సీబీఐ విచారణకు మేము సిద్ధం. మరి మీ హయాంలో జరిగిన డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా? పోలీసులు ప్రయాణిస్తున్న కారులో గంజాయి దొరికిన ఘటనపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో గంజాయి అరాచకాలు పెరిగిపోతుంటే, యువత తప్పుదోవ పడుతుంటే దానిపై మాట్లాడకుండా ఎందుకు డైవర్షన్ చేస్తున్నారు? న్యాయం కోసం శాంతియుతంగా వీల్‌ఛైర్‌లో యాత్ర చేస్తున్న సుగాలి ప్రీతి తల్లిని ఎందుకు అడ్డుకున్నారు? ఎందుకు హింసించారు? ఆ తల్లికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అధికార పార్టీకి చెందిన ఎంపీ కుమారుడి హిట్ అండ్ రన్ ఘటనపైనా ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. ఒక యువతిని కారుతో ఢీకొట్టి చంపిన ఘటనపై సమాధానం చెప్పకుండా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఇన్ని దారుణమైన అంశాలు ఉన్నాయి. వీటిపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

# కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కాల్సిందే

రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటానే కోరుతున్నామని భట్టి స్పష్టం చేశారు. కృష్ణా జలాల వంటి అంశాలు ట్రిబ్యునల్‌కు వెళ్లకుండా, కమిటీ అవసరం లేకుండా, మరో దఫా ఉత్తర ప్రత్యుత్తరాలు లేకుండానే పరిష్కారం కావాలని ఆయన ఆకాంక్షించారు. పాలమూరు--రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల అంశాలను ఏర్పాటు చేసిన న్యాయ ప్రక్రియ ద్వారానే పరిష్కరించాల న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణతో పాటు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం--2014 అమలుకు పుష్కరకాలం పూర్తయినా తెలంగాణ--ఏపీ మధ్య అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని భట్టి విక్రమార్క వివరించారు. షెడ్యూల్--9లోని 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను కేంద్ర హోంశాఖకు ఇప్పటికే సమరి?పంచిందని తెలిపారు. షెడ్యూల్--10 సంస్థల ఆస్తుల విభజనపై కూడా చట్ట నిబంధనల ప్రకారమే పరిష్కారం కావాలని స్పష్టం చేశారు. నీటి భద్రత, ఇంధనం, వాతావరణ మార్పులు, పట్టణీకరణ, లాజిస్టిక్స్ వంటి అంశాల్లో దక్షిణాది రాష్ట్రాల మధ్య మరింత సహకారం అవసరమన్నారు. తదుపరి 32వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుందని భట్టి ఈ సందర్భంగా ప్రకటించారు. ఖమ్మం అర్బన్: తెలంగాణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో విలీనం చేయడం, పెద్దవాగు ప్రాజెక్టు పునరుద్ధరణకు ఏపీ వాటా నిధుల విడుదల, ఆయిల్‌పామ్ గెలలు టన్నుకు రూ.25 వేల కనీస ధర, భద్రాచలం--ఏలూరు రహదారికి జాతీయ రహదారి హోదా కల్పించడంపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు, నక్కలగండి ప్రాజెక్టు పనులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూలు-9లో గల 23 కార్పొరేషన్లపై ఇప్పటికే తన అభిప్రాయాలు, డిమాండ్లను కేంద్ర హోం శాఖకు సమర్పించామని, వీటిపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. 10వ షెడ్యూలులోని సంస్థలను విభజించాలన్న ఆంధ్రప్రదేశ్ డిమాండ్లకు విభజన చట్టంలో స్పష్టమైన ఆధారం ఏదీ లేదని పేర్కొంది. దక్షిణ ప్రాంతీయ మండలి (ఎస్‌జడ్‌సీ) 31వ సమావేశంలో భట్టి మాట్లాడుతూ నదుల దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నది పరీవాహకంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాన్ని వర్తింపజేయాలని కోరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌మధ్య కృష్ణా జలాల కేటాయింపు సమస్యకు చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా పరిష్కారం కనుగొనాలని విన్నవించారు. పాలమూరు-రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడి.. కేంద్రం ఆర్థికంగా సహకరించాలని కోరారు. కాళేశ్వరంలోని మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కూడా నిధులివ్వాలని విజ్ఞప్తి చేశారు. విభజన చట్టంలోని షెడ్యూలు-9లో గల 23 కార్పొరేషన్ల విభజనపై తెలంగాణ ప్రభుత్వం తన అభిప్రాయాలను కేంద్ర హోంశాఖకు ఇప్పటికే సమర్పించిందని గుర్తుచేశారు. షెడ్యూలు-10లోని సంస్థలను విభజించాలన్న ఏపీ డిమాండ్ న్యాయసమ్మతం కాదని స్పష్టంచేశారు. ఎస్‌జడ్‌సీ 32వ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వాలని అమిత్‌షాను కోరారు. భద్రాచలం పరిసరాల్లోని 19 రెవెన్యూ గ్రామాలతో కూడిన 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని అమిత్‌షాను, ఏపీ సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. యటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల పంచాయతీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం 282 కిలోమీటర్ల దూరంలో ఉండగా, కొత్తగూడెం జిల్లా కేంద్రం 40కిలోమీటర్ల దూరంలోనే ఉందని గుర్తుచేశారు. భద్రాచలం ఆలయం తెలంగాణలో ఉండగా, ఆలయానికి సంబంధించిన భూము ల్లో చాలావరకు ఏపీలో ఉండటం వల్ల ఆలయ పరిపాలనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.

# అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలి

ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలందరికీ ఈ పవిత్ర పండుగ విశేషమైన శుభాలను, శాంతిని ప్రసాదించాలని ఆశిస్తున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు. 'అలనాటి ప్రముఖ నటి షావుకారు జానకి(94) ఆకస్మిక మరణం నాకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన షావుకారు జానకి భౌతికంగా మనకు దూరం అయినా ఆమె నటించిన పాత్రల ద్వారా చిరస్థాయిగా మన మనసుల్లో నిలిచిపోతారు. షావుకారు జానకి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నాను. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను' అంటూ ఎక్స్‌లో సీఎం చంద్రాబు పోస్ట్ చేశారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దృష్టికి తెచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తి కాలేదన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమన్యాయం జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏపీ అభివృద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి, రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. పోలవరం, దక్షిణ కోస్తా రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమని తెలిపారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. చట్టంలోని షెడ్యూల్-13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివృద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్‌కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జోనల్ కౌన్సిల్ సమావేశంలో చంద్రబాబు చేసిన ప్రసంగం.. తోటి సీఎంలను ఆకట్టుకుంది. సమస్యలు, ఫిర్యాదుల జాబితాగా కాకుండా ఆయన వాటికి పరిష్కారాలు సూచించారు. వివాదాలు అభివృద్ధికి తోడ్పడవని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితో కూడిన సహకార సమాఖ్య విధానమే అభివృద్ధికి మార్గమని హితవుచెప్పారు. ఆయన తీరును సీఎంలు ప్రశంసించారు. ఎంతో విజన్‌తో మాట్లాడారని వారు పేర్కొన్నారు. 'సీనియర్ నాయకుడిగా, ఓ పెద్దన్నలా చంద్రబాబు అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించీ మాట్లాడారు. ఆయన విశాల దృక్పథం కలిగిన అద్భుతమైన వ్యక్తి' అని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కొనియాడారు. కోనసీమ జిల్లాలో వారం క్రితం సముద్రంలో బోటు తిరగబడిన విషయం తెలిసిందే. అయితే గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల అచూకీ ఇంకా లభ్యం కాలేదు. దీంతో అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. కోస్ట్ గార్డ్ సహాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఎస్‌వోపీ అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి బోటు, మత్స్యకారుడి వివరాలు కచ్చితంగా నమోదు చేయాల్సిందేనన్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కాగా ఓడలరేవు, దుమ్మలపేట, వాసలతిప్పకు చెందిన ఏడుగురు మత్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్లారు. అయితే వారి అచూకీ మిస్సైంది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సహాయ చర్యలు ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు స్పందించారు. అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తన నటనతో సినీ రంగంలో చెరగని ముద్ర వేసిన షావుకారు జానకి ఆకస్మిక మరణంతో సినీ లోకం తీవ్ర దిగ్భ్రాంతికి గురయింది. సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులంతా ఆమె మరణం పట్ల సంతాపం తెలుపుతున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు షావుకారుజానకి మృతి పట్ల దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆమె ఆకస్మిక మరణం తనను తీవ్రంగా కలచివేసిందంటూ.. ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. 400కు పైగా సినిమాల్లో నటించి.. ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన షావుకారు జానకి భౌతికంగా మనందరికీ దురమైనా.. ఆమె నటించిన పాత్రల ద్వారా మన మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. షావుకారు జానకి గారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సభకు హాజరుకాకుండా బయట ఎంత మాట్లాడినా ప్రాధాన్యత ఉండదని తెలిపారు. గతంలో తాను సవాల్ చేసి అసెంబ్లీ నుంచి బయటకు వచ్చినప్పటికీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం చివరి వరకు సభలోనే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడారని గుర్తుచేశారు. కానీ వైసీపీ నేతలు మాత్రం సభకు రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని, ప్రజాస్వామ్యాన్ని చులకన చేస్తున్న జగన్‌కు అసలు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ అసెంబ్లీ నుంచి తప్పించుకుంటున్నారని, డీఎస్సీ అంశంపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. వైసీపీ హయాంలో కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తమ ప్రభుత్వం తిరిగి పునరుద్ధరిం చిందని, ఈ నిర్ణయాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలు స్వాగతిస్తుంటే జగన్ ఇంకా బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.

# కేంద్ర మంత్రికో నీతి.. మీ తండ్రీ కుమారులకో నీతా?

సర్వమంగళ ˆకారిణి లక్ష్మీదేవి అనుగ్రహంతో, ప్రతి ఇల్లు సిరిసంపదలతో సుఖశాంతులతో ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను" అని వైఎస్ జగన్ పేర్కొన్నారునా అక్క చెల్లెమ్మలందరికీ వరలక్ష్మీవ్రత శుభాకాంక్షలు. సర్వమంగళ కారిణి లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి ఇల్లు సిరిసంపదలతో, సుఖశాంతులతో, ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటు న్నాను. మెగా డీఎస్సీ 2025 నియామకాల్లో తప్పులపై ప్రశ్నిస్తే అబ్బాకొడుకులు గింజుకుంటారే గానీ సీబీఐ విచారణకు అంగీకరించడం లేదంటూ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ల వ్యవహార శైలిని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. 'నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మరి అదే ఎన్‌డీఏలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు, ఆయన కుమారుడికి వేరే నీతి ఉంటుందా?' అని సూటిగా ప్రశ్నించారు. మెగా డీఎస్సీ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025 కుంభకోణం, ఏపీపీఎస్సీ 2018 గ్రూప్--1ల నియామకాలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అసెంబ్లీలో మాట్లాడిన మాటల వీడియోలను చూపుతూ.. వారు చెబుతున్నవన్నీ అబద్ధాలేనంటూ సాక్ష్యాధారాలతో కడిగిపారేశారు. మెగా డీఎస్సీ విషయంలో లీకేజీ, అక్రమాలపై తాము ఇప్పటివరకూ ఏ అంశాలనైతే ప్రజలముందు ఉంచామో అవన్నీ వాస్తవమేనని క్రమంగా ప్రభుత్వమే అంగీకరించే పరిస్థితిలోకి వచ్చిందని వైఎస్ జగన్ తెలిపారు. ఇవన్నీ గట్టిగా ప్రస్తావిస్తామనే తమకు ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదని, చివరకు ప్రతిపక్షం లేకుండానే సభను నడుపుతున్నారని చెప్పారు. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్షం తమదని, ప్రతిపక్ష నాయకుడిగా తనను గుర్తిస్తే, సభా నాయకుడు సీఎంతో సమానంగా సమయం ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి గుర్తించడం లేదన్నారు. గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టు లేనిచోట.. బౌలింగ్, ఫీల్డింగ్ లేకుండా తండ్రీ కుమారులు ఇద్దరూ బ్యాటింగ్ చేస్తూ, తాము అద్భుతంగా చేశామని తమకు తాము కితాబు ఇచ్చుకుంటున్నారంటూ వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీ పేపర్ లీకేజీ, అక్రమాలపై చర్చ చేపట్టాలంటూ నాలుగు రోజులపాటు శాసన మండలిని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు స్తంభింపచేశారని తెలిపారు. అసెంబ్లీలో మాట్లాడతారేగానీ పక్కనే ఉన్న మండలిలో మాత్రం చర్చకు ముందుకు రావడం లేదన్నారు. ఎందుకంటే అక్కడ తమ పార్టీ బలం ఉంది కాబట్టి చర్చ జరిగితే వారి తప్పులన్నీ బయటకు వస్తాయని, డీఎస్సీలో తప్పులు జరిగాయి కాబట్టి, సీబీఐ విచారణ చేయాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది కాబట్టి జరిగిన దానికి బాధ్యత వహిస్తూ లోకేశ్ రాజీనామా చేసి తప్పుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికీ తేటతెల్లం అవుతోంది కాబట్టి అక్కడ చర్చించడానికి ముందుకు రావడం లేదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. మెగా డీఎస్సీ స్కామ్‌ను అంశాలవారీగా ఎండగడుతూ వైఎస్ జగన్ ఏమన్నారంటే..డీఎస్సీ పరీక్ష ప్రశ్నల తయారీ అనేది ఒక అంశం. పరీక్ష నిర్వహణ అనేది మరో అంశం.

# ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను

నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలనాటి ప్రముఖ నటి, పద్మశ్రీ షావుకారు జానకి మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. జానకి భౌతికంగా దూరమైన ఆమె నటించిన పాత్రల ద్వారా అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని సీఎం అన్నారు. వైవిధ్యమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని మంత్రి లోకేశ్ కొనియాడారు. అదేవిధంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించామని శాసనసభలో ప్రకటించారు. ఇవాళ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సభ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం ఆ కళాశాలలో విద్యార్థుల సంఖ్య 103కి చేరిందని, కళాశాలకు అవసరమైన భూమి అందుబాటులో ఉందని చెప్పారు. ప్రత్యేక పథకం కింద ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, ధ్వంసమైన ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అవసరమైన టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు ల్యాబ్స్, కంప్యూటర్లు, బెంచీలను ఎమ్మెల్యే కోటా నిధుల (గ్రా4) కింద సమకూర్చుకోవాలని సూచించారు. ఒక్కో డిగ్రీ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించడానికి సుమారు రూ.15 కోట్లు ఖర్చవుతుం దని, దశలవారీగా అన్ని కాలేజీలకు మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రంథాలయాల వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని లోకేశ్ తెలిపారు. కడపలో గ్రంథాలయ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే మాధవీ రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, రాబోయే తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం గ్రంథాలయాలకు చెందాల్సిన సెస్సు నిధులను ట్రెజరీకి మళ్లించిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ నిధులను తిరిగి గ్రంథాలయ శాఖకు అందేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మంగళగిరిలో కోటి రూపాయలతో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీ విజయవంతమైందని, రాత్రి 8 గంటల తర్వాత కూడా 300 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తామన్నారు.

# అటవీ భూములను ప్రతి అంగుళం పరిరక్షించాలి

రాష్ట్రంలోని అటవీ భూమిని ప్రతి అంగుళం పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అటవీశాఖ బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి, అక్కడి అటవీ ఐటీ విభాగం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, పూర్తి వివరాలతో నివేదికను అందించింది. ఆ నివేదికను పరిశీలించిన పవన్ గురువారం అధికారులకు పలు సూచనలు చేశారు. కర్ణాటకలో సత్ఫలితాలిచ్చిన పలు విధానాలను రాష్ట్రంలోనూ అమలు చేయాలని సూచించారు. అడవిలో ప్రతి అణువు పర్యవేక్షించేలా.. కొత్తగా నిర్మిస్తున్న అరణ్యారామంలో ఆధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు. జియో స్పేషియల్ డ్యాష్‌బోర్డు, డ్రోన్ ఆధారిత పర్యవేక్షణ, కెమెరా ట్రాప్‌ల ద్వారా వన్యప్రాణుల సంఖ్య లెక్కింపు, అటవీ మార్గాల్లో ప్రయాణించే వాహనాల ట్రాకింగ్, గస్తీ, అడవుల్లో అగ్ని ప్రమాదాలు, మానవ-వన్యప్రాణుల ఘర్షణ తదితర ఘటనలపై ఐసీసీసీ నుంచి పర్యవేక్షణ జరగాలని నిర్దేశించారు. అటవీశాఖ సిబ్బందిలో జవాబుదారీ తనం పెంచేలా కర్ణాటకలో మాదిరిగా ఈ-గస్తు మొబైల్ అప్లికేషన్ ఉపయోగపడుతుందన్నారు. అటవీ సరిహద్దు గ్రామాల్లో పంట నష్టానికి పరిహారం చెల్లించే ప్రక్రియను డిజిటలీకరణ చేయాలని పవన్ ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ భూముల సంరక్షణ, వన్యప్రాణుల కదలికల పర్యవేక్షణపై ఆ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా కోసం కర్ణాటక అటవీ శాఖ అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతిక వ్యవస్థను రాష్ట్రంలోనూ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు తాడేపల్లిలో నిర్మిస్తున్న 'అరణ్యారామం'లో కర్ణాటక మోడల్ మాదిరిగా 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (×జజజ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించడమే గాక అటవీ కార్యకలాపాలపైనా ఈ సెంటర్ ద్వారా నిరంతర డిజిటల్ నిఘా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సాంకేతిక వ్యవస్థ అందుబాటులోకి వస్తే అటవీ భూముల ఆక్రమణలను అడ్డుకోవడంతో పాటు అటవీ నేరాల నియంత్రణ, వన్యప్రాణుల రక్షణ, కార్చిచ్చు వంటి ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం చాలా సులభతరం అవుతుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కాగా అటవీ శాఖ ఐటీ సలహాదారు పెన్నమరెడ్డి నాగబాబు నేతృత్వంలోని రాష్ట్ర బృందం ఇటీవల కర్ణాటకలో మూడు రోజుల పాటు పర్యటించింది. అక్కడ వినియోగిస్తున్న ఐటీ విధానాలు, జీఐఎస్ సాంకేతికత, మొబైల్ అప్లికేషన్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరుపై సమగ్ర అధ్యయనం చేసింది.

# ఎస్సీ బాలికల హాస్టల్ అధికారుల తనిఖీ




**ప్యాపిలి, ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్) :** స్థానిక ప్యాపిలి పట్టణంలోని నడిమిగేరి ఎస్సీ బాలికల హాస్టల్‌ను డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్, ఈఓ ఎం. నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించి హాస్టల్‌లోని వసతులను పరిశీలించారు. ముందుగా విద్యార్థినులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, చదువు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం హాస్టల్‌లోని వసతి గదులు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యుత్ తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. హాస్టల్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను అధికారులు స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని, భోజనంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వంటగదిలో పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట సామగ్రి శుభ్రతను తనిఖీ చేసి, ఎలాంటి అపరిశుభ్రతకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అనారోగ్యానికి గురైన వారికి వెంటనే వైద్య సేవలు అందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకుని మంచి ఫలితాలు సాధించేలా హాస్టల్ సిబ్బంది ప్రోత్సహించాలని సూచించారు. హాస్టల్ నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్, ఈఓ ఎం. నాగేశ్వరరావు సూచించారు.

# విద్యార్థులకు మోటివేషన్ క్లాస్

డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్



**ప్యాపిలి, ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్) :** స్థానిక కస్తూర్బా జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. ఇంటర్ విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమని, సమయాన్ని వృథా చేయకుండా చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలు, ఒత్తిడిని అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఇప్పటి నుంచే ప్రణాళికతో చదవాలని డిప్యూటీ ఎంపీడీవో వై. ప్రభాకర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు.

# నాటు సారా నిర్మూలనకు నవోదయం 2.0

సీఐ జాఫ్రుల్లా



**ప్యాపిలి, ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్) :** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు డోన్ స్టేషన్ పరిధిలోని ప్యాపిలి మండలం సీతమ్మ తండాలో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జాఫ్రుల్లా మాట్లాడుతూ గ్రామాల్లో నాటు సారా అమ్మకాలు, తయారీ జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా తయారీకి దూరంగా ఉండే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ సహకారంతో చదువుకున్న వారికి సోలార్, ఇతర కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చదువుకోని వారికి గొర్రెలు, ఆవుల పెంపకం, చిన్న వ్యాపారాలు నిర్వహించుకునేందుకు డీఆర్‌డీఏ సహకారంతో సూక్ష్మ రుణాలు ఇప్పిస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని నాటు సారా తయారీకి స్వస్తి పలకాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆసుపత్రి నర్సు, ఎస్సై దౌలత్ ఖాన్, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్ రెడ్డి, శేషన్న, కానిస్టేబుల్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజ




**ప్యాపిలి, ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్) :** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ నందు వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో 30 మంది మాతృమూర్తులు పాల్గొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమను భక్తితో పూజించారు. మహిళలు సంప్రదాయ దుస్తులలో వ్రత కథను శ్రవణం చేసి, పసుపు-కుంకుమలతో దేవిని అలంకరించారు.

**వ్రత విశిష్టత**

కుటుంబ క్షేమం, సౌభాగ్యం, ఆరోగ్యం కోసం వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఆచరిస్తారని తెలిపారు. వ్రత అనంతరం ముత్తైదువులకు తాంబూలాలు, ప్రసాదాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్వతి బాయి మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలను భావి తరాలకు అందించడానికి ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో భక్తిభావంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసు, కమిటీ సభ్యులు విజయ్ కుమార్, పార్థ సారథి, కృష్ణా రెడ్డి, మాతృమూర్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యం. ఎల్. ఏ గల్లా మాధవికు అభినందనలు తెలిపిన డోన్ అక్రిడేషన్ జర్నలిస్టుల యూనియన్



**డోన్ టౌన్, ఆగస్టు 21, (సీమ కిరణం న్యూస్):** డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో గుంటూరు పశ్చిమ యం ఎల్ ఏ గల్లా మాధవి ను డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు, అమరావతి వర్షకాల అసెంబ్లీ సమావేశలలో గళ్ళ మాధవి అక్రెడిటేషన్ జర్నలిస్టుల సమస్యల గళం ద్వారా సభాపతి తెలియజేసి ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అక్రెడిటేషన్ జర్నలిస్టుల అందరికీ అందించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లినందుకు,మాట్లాడినందుకు డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు సభ్యులు ఆమె కు అభినందనలు తెలిపారు, అలాగే సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరమైన పోస్ట్ లు పెట్టి మహిళలకు బ్లాక్ మెయిల్ చేస్తూ భయాందన చేసిన వారిపై పట్ల చర్చ జరగాలని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లినందుకు, మాట్లాడినందుకు వెళ్లాలని యూనియన్ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు, ఈ సమస్య ను ఈ అసెంబ్లీ సమావేశలలో డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కూడా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లాలని డోన్ అక్రెడిటేషన్ జర్నలిస్టు యూనియన్ నాయకులు సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నైజాం రాజు, అంజి, కళ్యాణ్, మల్లికార్జున, మురళీ, వలిభాష, భారత్, రాజేశ్,నాగరత్నం, ప్రసాద్, ఇసాక్, రామయ్య, మాదన్న, రంగస్వామి, ఖాసిం,99 రంగస్వామి, నవీన్ కుమార్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గళ్ళా మాధవిని అభినందించిన ఏపీజేఎఫ్ నేతలు

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను అసెంబ్లీలో

ప్రస్తావించిన ఎమ్మెల్యేకు ఏపీజేఎఫ్ కృతజ్ఞతలు



**గుంటూరు, ఆగస్టు 21, (సీమకిరణం న్యూస్) :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సమస్యలను ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రస్తావించి, జర్నలిస్టుల పక్షాన గళమెత్తిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవిని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజేఎఫ్) నేతలు ఆమె నివాసంలో కలిసి అభినందించారు. ఏపీజేఎఫ్ ఫౌండర్ ప్రెసిడెంట్ చెవుల కృష్ణాంజనేయులు ఆధ్వర్యంలో, ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ నేతలు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, జర్నలిస్టుల సమస్యను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, వారికి సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పించే వరకు తన వంతు కృషి చేస్తానని ఏపీజేఎఫ్ నేతలకు హామీ ఇచ్చారు. అమరావతి వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల సందర్భంగా జీరో అవర్‌లో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న కీలక పాత్రను ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేయడం అభినందనీయమని ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ నేతలు పేర్కొన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు పరిమిత ఆదాయంతో కుటుంబాలను పోషిస్తూ, సొంత ఇల్లు నిర్మించుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీజేఎఫ్ నేతలు ఆమెకు వివరించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించాలని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లడం జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన హౌసింగ్ కాలనీలను ప్రస్తావిస్తూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు గృహ సౌకర్యం కల్పించేందుకు గతంలో జారీ చేసిన జి.ఓ. నెం. 67, 107లను అమలు చేయాలని ఎమ్మెల్యే కోరడం స్వాగతించదగ్గ పరిణామమని ఏపీజేఎఫ్ పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అర్హత కలిగిన, ముఖ్యంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ సౌకర్యం కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ కోరింది. జర్నలిస్టుల హౌసింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ వంతు కృషి కొనసాగిస్తామని ఏపీజేఎఫ్ నేతలు తెలిపారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసిన వారిలో ఏపీజేఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చెవుల రంగారావు, ఏపీజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.డి. సూర్యనాయక్, ఎస్.డి. హలీమ్, సీహెచ్. వెంకట్రావు, చిగురుపాటి సూర్యనారాయణ, సీహెచ్. వెంకట బ్రహ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డి. యస్. పి .శ్రీనివాసులు కు ఘన సన్మానం



**డోన్ టౌన్, ఆగస్టు 21,(సీమ కిరణం న్యూస్):** డోన్ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీనివాసులు ఇండియన్ పోలీస్ మెడల్ ను మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నందుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపి,సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డోన్ ఎక్సైజ్ సీఐ ఎస్ ఎం డి జాఫ్రుల్లా, డోన్ అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. ఇంతియాజ్ భాష, ఎక్సైజ్ ఎస్సైలు సోమశేఖర్ ,దౌలత్ ఖాన్ ,హెడ్ కానిస్టేబుల్ కే నాగరాజు, సుధాకర్ రెడ్డి ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ బోర్డు సభ్యుడిగా చంద్రకు అవకాశం

ఘనంగా సన్మానించిన వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు



**ప్యాపిలి ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్):** శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ బోర్డు సభ్యుడిగా అవకాశం పొందిన క్రిష్టిపాడు చంద్రను వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. బేల్దారి వృత్తిలో తమతో కలిసి పనిచేస్తున్న చంద్రకు ప్రతిష్ఠాత్మకమైన ఆలయ బోర్డులో సభ్యుడిగా అవకాశం లభించడం పట్ల తోటి బేల్దారులు హర్షం వ్యక్తం చేశారు. సామాన్య కుటుంబం నుంచి బేల్దారి వృత్తిలో కొనసాగుతూ ఆలయ బోర్డు సభ్యుడిగా అవకాశం దక్కించుకోవడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు మాట్లాడుతూ. చంద్రకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహకారం అందించాలని కోరారు. చంద్రకు మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెపు బాలరంగయ్య, కొండయ్య, బంగి నాగరాజు, పరంగి వెంకటేష్, రామాంజి, కృష్ణ, రాజు, శేఖర్, రమేష్, శివ, లచ్చి, ఆంజనేయులు , రామ్ నాయుడు, బందెప్ప తదితర వాల్మీకి సోదరులు,తోటి బేల్దారులు పాల్గొన్నారు.

# మనవ సేవయే మాధవ సేవ : డాక్టర్. శంకర్ శర్మ



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 21, (సీమకిరణం న్యూస్):** పేదలకు సహాయం చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. కర్నూలు సమీపంలోని జీ.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనుక వైపు ఉన్న శ్రీకృష్ణ దేవరాయ నగర్ లో ఉన్న హోమ్ ఆఫ్ హోప్ అనాథ ఆశ్రమంలో డాక్టర్. శంకర్ శర్మ నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనాథ ఆశ్రమాలు నిర్వహించడం కష్టంగా ఉంటుందని అలాంటి వారికి తనవంతు సహాయం చేశానన్నారు. ధనవంతులు ఇలాంటి వారికి తగినంత సహాయం చేయాలని సూచించారు. ఆశ్రమంలో తల్లిదండ్రులు లేని చిన్నారులు 39 మంది ఉన్నారని ఇంతమంది పిల్లలకు చదువులతో పాటు నివాసం కల్పించి అన్ని చూసుకోవడం చాలా కష్టం అన్నారు. ఇలాంటి సేవ చేస్తున్న నిర్వాహకురాలు ప్రమీల దేవి ని డాక్టర్. శంకర్ శర్మ అభినందించారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత కొనసాగుతుందని ఆడ, మగ ఇద్దరు సమానంగా భావించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లని డాక్టర్. శంకర్ శర్మ అన్నారు.ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం మరియు ప్రపంచ యుద్ధాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని దీంతో అనాథ ఆశ్రమం నిర్వహణ కష్టం గా ఉంటుందన్నారు. హోప్ ఆఫ్ హోమ్ ఆశ్రమానికి భవిష్యత్తులో తనవంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఆనాథ ఆశ్రమం నిర్వహకురాలు ప్రమీలమ్మ, సతీష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

టీడీపీ నాయకులు



**ప్యాపిలి ఆగస్టు 21 (సీమ కిరణం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ ప్యాపిలి పట్టణ అధ్యక్షులు కొంగనపల్లి మధు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రిన్సిపాల్ మధు అన్నారు. శుక్రవారం ప్యాపిలి పట్టణంలోని పలు వార్డుల్లో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్యాపిలి పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేష్, మనోహర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్ మున్సిపాలిటీకి 36 వార్డుల సంఖ్య ఖరార్

మున్సిపల్ కమిషనర్ కసిరెడ్డి నరేష్ రెడ్డి



**డోన్ టౌన్, ఆగస్టు 21,(సీమ కిరణం న్యూస్):** డోన్ మున్సిపల్ ఎన్నికల వార్డు సంఖ్య 36 గా నిర్ణయం తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరేశ్ రెడ్డి తెలిపారు, స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లో కమిషనర్ నరేశ్ రెడ్డి మాట్లాడుతూ డోన్ మున్సిపాల్టీ సంబంధించి ఎన్నికల వార్డుల తుది విభజన ప్రక్రియ పూర్తి చేసి సంఖ్య 36 పెరిగిందని, ఈ సందర్భంగా కమిషనర్ డోన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పట్టణ ప్రజల కోసం సమాచారం అందిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాశ్వత హైకోర్టు బెంచ్ కర్నూలులోనే ఏర్పాటు చేయాలి

మొబైల్ బెంచ్‌కు మద్దతు ఇవ్వడం రాయలసీమకు అన్యాయం

ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది, రాయలసీమ అడ్వకేట్స్ జేఏసీ కన్వీనర్ వై. జయరాజు




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 21, (మహా జ్యోతి న్యూస్):** కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో న్యాయవాదులు చేపట్టిన ఉద్యమం మరింత ఉధృతమైంది. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది, రాయలసీమ అడ్వకేట్స్ జేఏసీ కన్వీనర్ వై. జయరాజు మాట్లాడుతూ, మొబైల్ బెంచ్ లేదా సర్క్యూట్ బెంచ్ ప్రతిపాదనను రాయలసీమ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థ వికేంద్రీకరణతో పాటు రాయలసీమ ప్రజలకు న్యాయ సేవలు సులభంగా అందుబాటులోకి రావాలంటే కర్నూలులోనే శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయడం అవసరమని పేర్కొన్నారు. న్యాయవాదుల ఉద్యమానికి ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. శాశ్వత హైకోర్టు బెంచ్ సాధించే వరకు ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ముద్ర లోన్స్ పేరుతో సైబర్ మోసాలు

ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు క్రైమ్, ఆగస్టు 21, (సీమకిరణం న్యూస్):** ముద్ర లోన్ మంజూరైందని, తక్కువ వడ్డీకే రుణం ఇప్పిస్తామని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను, రైతులను మోసం చేస్తున్నారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను సంప్రదిస్తున్న సైబర్ నేరగాళ్లు.. లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీఎస్టీ, సెక్యూరిటీ డిపాజిట్ తదితర పేర్లతో ముందుగా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారని ఎస్పీ పేర్కొన్నారు. లోన్ వస్తుందనే ఆశతో వారి మాటలు నమ్మి డబ్బులు పంపిన అనంతరం మరిన్ని డబ్బులు చెల్లించాలని కోరడం, ఆపై ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం వంటి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

**జాగ్రత్తలు తప్పనిసరి**

గుర్తుతెలియని వ్యక్తులు ఇచ్చే లోన్ ఆఫర్లను నమ్మవద్దని, రుణం కోసం వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు ముందుగా డబ్బులు పంపవద్దని ఎస్పీ సూచించారు. ఓటిపి, ఏటీఎం పిన్, సివివి , బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించరాదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోన్‌కు సంబంధించిన వివరాలను అధికారిక బ్యాంకులు, ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని, సందేహం వచ్చిన వెంటనే సంబంధిత బ్యాంకు లేదా అధికారులను సంప్రదించాలని తెలిపారు.

**మోసానికి గురైతే వెంటనే 1930కు**

సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. అలాగే ఒుఒు.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని, జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులను కూడా సంప్రదించాలని తెలిపారు. మోసానికి గురైన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తంగా ఉండటం ఎంతో ముఖ్యమని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# నష్టాలు పెరిగినా తగ్గని డి-మార్ట్.. వినియోగదారుల కోసం మరో సంచలన నిర్ణయం..!

2026 ఆర్థిక సంవత్సరంలో డిమార్ట్ రెడీ తన హోమ్ డెలివరీ వ్యాపారాన్ని బలోపేతం చేసుకుని తన సేవా పరిధిని 18 నగరాలకు విస్తరించింది. ఈ కాలంలో కంపెనీ ఎనిమిది కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసింది. సాంకేతికత, కస్టమర్ ఇంటర్‌ఫేస్, డెలివరీ సామర్థ్యాలలో డిమార్ట్ మాతృ సంస్థ అయిన అవెన్యూ సూపర్ మార్ట్స్ తన ఆన్‌లైన్ కిరాణా వ్యాపారమైన డిమార్ట్ రెడీలో భారీ పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. వేగవంతమైన వృద్ధి ఉన్నప్పటికీ కంపెనీ ఆన్‌లైన్ వ్యాపారం నష్టాల్లో నడుస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం జరిగిన కంపెనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ పెట్టుబడికి ఆమోదం లభించింది. ఈ కొత్త పెట్టుబడి తర్వాత అవెన్యూ ఇ-కామర్స్‌లో మొత్తం మూలధన పెట్టుబడి సుమారు రూ.2000 కోట్లకు చేరవచ్చు. ఇందులో ఖీ26లో పెట్టిన రూ. 350 కోట్ల పెట్టుబడి కూడా ఉంది.

**ఆదాయం 17% పెరిగింది.. కానీ నష్టాలు కూడా పెరిగాయి:**

అవెన్యూ ఇ-కామర్స్, డిమార్ట్ రెడీని నిర్వహిస్తుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని ఆదాయం 17% వృద్ధితో రూ.4,094 కోట్లకు చేరింది. 2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.3,502 కోట్లుగా ఉంది.

అయితే ఆదాయంలో బలమైన వృద్ధి ఉన్నప్పటికీ, కంపెనీ నష్టాలు తగ్గలేదు. 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.247 కోట్లుగా ఉన్న అవెన్యూ ఇ-కామర్స్ నష్టాలు, 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.307 కోట్లకు పెరిగాయి.

# అయోధ్యకు వెళ్తే వీటిని చూడడం అస్సలు మిస్సవ్వొద్దు



యావత్ భారతదేశం దృష్టంతా అయోధ్య వైపే ఉన్నది. రామ మందిరం ప్రారంభోత్సవంతో పాటు రామ్‌లల్లా విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కనుల పండువలా సాగింది. ఎన్నో శతాబ్దాల భారతీయుల కల సాకారమైంది. ఈ క్రమంలో భారతంలో పండుగ వాతావరణం నెలకొన్నది. దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆలయం రూపుదిద్దుకొని బాల రాముడు భక్తులకు సాక్షాత్కరించాడు. ఈ నేపథ్యంలో చాలా మంది రాముడి జన్మస్థలమైన అయోధ్యకు వెళ్లాలని భావిస్తుంటారు. అయితే, కేవలం అయోధ్యలో రామ మందిరమే కాకుండా ఇంకా ఎన్నో ప్రసిద్ధి ఆలయాలు, ప్రదేశాలు సైతం ఉన్నాయి. ఎవరైనా అయోధ్యకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటే ఈ ప్రాంతాలను సైతం చూడడం అస్సలు మిస్సవ్వొద్దు. అక్కడ ఏయే చారిత్రక, పర్యాటక ప్రాంతాలున్నాయో ఓలుక్కేద్దాం..!

### హనుమాన్ గర్హి



అయోధ్యలో మరో చారిత్రాత్మక ఆలయం ఉన్నది. అదే హనుమాన్‌గర్హి, ఇక్కడ గుహ కూడా ఉంటుంది. ఇందులోనే హనుమంతుడు నివసిస్తున్నాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. అందుకు అయోధ్యకు వెళ్లిన ప్రతి ఒక్కరూ హనుమాన్ గర్హిని సైతం తప్పక దర్శిస్తుంటారు. హనుమాన్ గర్హి ఆలయం నాలుగు వైపుల కోట ఆకారంలో ఉంటుంది. ప్రతి మూలలో వృత్తాకార ప్రాకారాలు కనిపిస్తాయి. ప్రధాన ఆలయానికి చేరుకోవడానికి 76 మెట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడ హనుమంతుడు ఆరు అంగులాల ఎత్తులో బాలుడి రూపంలో కనిపిస్తాడు. తల్లి అంజనీదేవి ఒడిలో ఉన్నట్లుగా ఉంటుంది. హనుమంతుడిచే రామనామం రాయబడిన వెండి తులసీహారం అలంకరించి ఉంటుంది. ఆలయ గోడలపై హనుమాన్ చాలీసా శ్లోకాలు కనిపిస్తాయి. ఆలయంలో ఓ స్తంభం ఉంటుంది. దాన్ని విజయం స్తంభంగా పిలుస్తుంటారు. అయోధ్యలోని రామ మందిరాన్ని సందర్శించే భక్తులు ముందుగా హనుమాన్ గర్హిని దర్శించడం ఆనవాయితీ.

### కనక్ భవన్



అయోధ్యలో రామాయణ కాలానికి చెందిన కనక్ భవన్ సైతం ఉంది. శ్రీరాముడు సీతాదేవిని వివాహమాడిన తర్వాత కైకేయి సీతాదేవికి కానుకగా ఇచ్చినట్లు స్థల పురాణం చెబుతున్నది. ఈ భవనం సీతారాముల ఆంతరంగిక భవనంగా ఉండేదని ప్రతీతి. అయోధ్యలో ఉన్న ఈ భవన్ అద్భుతమైన శిల్పకళా వైభవానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ భవనంలో సీతారాముల విగ్రహాలుంటాయి. త్రేతాయుగం నాటి ఈ భవనం శిథిలావస్థకు చేరితే ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడు స్వయంగా నిర్మించాడని చరిత్ర చెబుతున్నది. మధ్యయుగ కాలంలో విక్రమాదిత్య చక్రవర్తి, ఆ తర్వాత ఓర్చా రాణి వృషభాను కున్వారి పునరుద్ధరించినట్లు స్థల పురాణం చెబుతున్నది. గర్భాలయంలో సీతాదేవితో కలిసి శ్రీరాముడు దర్శనమిస్తాడు.

### సరయూ ఘాట్



అయోధ్యకు వెళ్లే వారి తప్పనిసరిగా సరయూ ఘాట్‌ను తప్పకుండా సందర్శించాల్సిందే. ప్రతి సంవత్సరం రామనవమి, దీపావళి, విజయదశమి వంటి పర్వదినాలలో వేలాది మంది ప్రజలు సరయూ నది ఒడ్డుకు వస్తుంటారు. ఈ నది గురించి పురాతన హిందూ గ్రంథాల్లోనూ ప్రస్తావించారు. శతాబ్దాలుగా యాత్రికులు, పర్యాటకులను ఆకర్షిస్తోంది. అయోధ్య పట్టణాన్ని ఆనుకొని ప్రవహిస్తుంది. ఈ నదిలోనే రామలక్ష్మణులు అవతారాలు చాలించారని భక్తుల విశ్వాసం. ఈ నదిని గోగ్రానది అని సైతం పిలుస్తుంటారు.

### తులసీ భవన్..




రామచరితమానస్, హనుమాన్ చాలీసాను రచించిన గోస్వామి తులసీదాస్ జ్ఞాపకార్థం నిర్మించారు. తులసీ స్మారక్ భవన్‌లో అయోధ్య శోధ్ సంస్థాన్ (అయోధ్య పరిశోధన కేంద్రం)గా ఉంది. అయోధ్య నగరం సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహిత్య సంప్రదాయాలను అధ్యయనం చేస్తుంది. అయోధ్యలో రామచరిత్ మానస్ రచయిత, సాధువు కవి గోస్వామి తులసీదాస్ జీకి అంకితం చేసిన స్మారక చిహ్నం కూడా కొలువై ఉంది. దీనినే తులసి స్మారక్ భవన్ అని పిలుస్తారు. ఇక్కడ ప్రార్థనలు, భక్తి సంగీతం, నాటకాలు, రాంలీలా, రామకాంత పారాయణ, తదితర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. ఈ భవనంలో ఉన్న అయోధ్య రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో గోస్వామి తులసీదాస్ సాహిత్య రచనల పెద్ద భాండాగారం సైతం ఉన్నది.

### నాగేశ్వరనాథ్ ఆలయం




అయోధ్య రామాలయం సందర్శించిన అనంతరం ఇక్కడే కొలువైన నాగేశ్వర్ నాథ్ ఆలయాన్ని సైతం తప్పకుండా దర్శించుకోవాలి. శ్రీరాముడు స్వయంగా శివలింగాన్ని ప్రతిష్టించించిన ఆలయమే ఈ నాగేశ్వరనాథ్ ఆలయమని స్థలపురాణం చెబుతున్నది. ఆలయంలోని శివలింగానికి భక్తులు సరయూనది నుంచి నీటిని తీసుకువచ్చి అభిషేకం చేస్తుంటారు. ఈ ఆలయాన్ని రాముడి కుమారుడు కుశుడు నిర్మించాడని ప్రతీతి. 1750 లో నవాబ్ సఫ్దర్ జంగ్ మంత్రి నావల్ రాయ్ ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ ఆలయాన్ని సందర్శించడానికి సరైన సమయం శివరాత్రి. ఇక్కడ శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఆ రోజున శివుడి బరాత్ (ఊరేగింపు) సైతం జరుపుతారు.

### గులాబీ తోట




అయోధ్య ఆధ్యాత్మిక ప్రదేశాలతో పర్యాటక ప్రాంతాలు సైతం ఉన్నాయి. ఇందులో ఒకటి గులాబ్ బారీ. నగరంలోని అత్యంత అందమైన తోటల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పచ్చదనం పర్యాటకుల్ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. 8వ శతాబ్దంలో ఈ తోటలో అనేక రకాల రంగురంగుల గులాబీ మొక్కలను నాటారు. ఇక్కడ 1753-1775 మధ్య అయోధ్యను పాలించిన పాలించిన అవధ్ మూడో నవాబ్ అయిన షుజా-ఉద్-దౌలా సమాధి ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలలకు చెందిన ప్రకృతి ప్రేమికులను, వృక్షశాస్త్రజ్ఞులను గులాబీలు ఆకర్షిస్తాయి. ఇస్లామిక్ నిర్మాణ శైలి సమాధి ఉంటుంది. గార్డెన్‌లోకి ప్రవేశించగానే భారతదేశ జాతీయ చిహ్నంతో కూడిన పెద్ద స్తంభం అందరికీ స్వాగతం పలుకుతుంది. గార్డెన్‌లో అందమైన మసీదు, దాని పక్కనే చిన్న వాచ్‌టవర్ ఉన్నది. సమాధి వంపు మార్గాల గుండా నడస్తూ వెళ్తుంటో ఆ అనుభూతే వేరు.

### మోతీ మహల్



అయోధ్యలో ప్రకృతి సౌందర్యంతో నిండిన చారిత్రక ప్రదేశాల్లో మోతీ మహల్ ఒకటి. చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఫైజాబాద్‌లో ఉన్న ఒక స్మారక చిహ్నం. చాలా మంది మోతీ మహల్‌ను 'పెర్ల్ ప్యాలెస్' అని కూడా పిలుస్తుంటారు. మోతీ మహల్ అయోధ్య పట్టణానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. 1743 ఏడీలో నిర్మించబడిన ఈ ప్యాలెస్ అప్పటి నవాబ్ షుజా-ఉద్-దౌలా భార్య రాణి బేగం ఉన్మతుజ్జోహ్రా బాను నివాసంగా ఉండేది. మొఘల్ వాస్తుశిల్పకళ భవనంలో అద్భుతంగా నిలుస్తుంది. వీటితో పాటు ఇంకా రామ్‌కోట్, శ్రావస్తి తదితర పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి.


# అసమానతల భారతం



ఐఎంఎఫ్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల్లో భారత్ కూడా ఒకటి. అయినప్పటికీ, మన దేశంలోని అనేక నగరాల్లో ఖరీదైన విల్లాల పక్కనే మురికివాడలు దర్శనమిస్తాయి. ముంబైలో ఉన్న ఆసియాలోనే అతిపెద్ద మురికివాడ ధారావి అందుకు నిదర్శనం. మన దేశ వృద్ధి అంతంతమాత్రంగానే ఉండి, ఆదాయ అసమానతలకు దారితీయడానికి ఒక కారణం ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నాణ్యమైన విద్య, ఆరోగ్యంపై తక్కువ పెట్టుబడులు పెట్టడమే ఆదాయ అసమానతలకు ప్రధాన కారణమని నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ గతంలో పేర్కొన్నారు. తద్వారా అధిక ఆదాయ వర్గాల్లోని విద్యావంతులు, ఆరోగ్యవంతులు వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ నుంచి డబ్బు సంపాదించేందుకు ఎక్కువ అవకాశాలను పొందారు. అదే సమయంలో అత్యల్ప ఆదాయ వర్గాల్లోని నిరక్షరాస్యులైన కార్మికులు ఇప్పటికీ రోజువారీ అవసరాలను తీర్చుకునేందుకే కష్టపడుతున్నారు. ప్రపంచ అసమానతల నివేదిక- 2022 ప్రకారం.. ప్రపంచంలో అత్యధిక ఆదాయ అసమానతలు కలిగిన దేశాల్లో భారత్ కూడా ఒకటి. దేశ వృద్ధిని గొప్పగా ప్రచారం చేస్తున్న మీడియాలోని ఒక వర్గం అంతర్గత సమస్యలను కప్పిపుచ్చుతున్నది. విదేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు ఇటీవల ఒక వార్త హల్‌చల్ చేసింది. ప్రజల ఆదాయం పెరిగినట్టు దీని ద్వారా పైకి తెలుస్తున్నప్పటికీ.. అసలు వాస్తవం వేరే ఉన్నది. 140 కోట్లకు పైగా జనాభా ఉన్న దేశంలో లక్షల మంది విమాన ప్రయాణం చేసినంత మాత్రాన ఆదాయం పెరిగినట్టు కాదు. అమెరికాలో ఆదాయ అసమానతలు భారీగా ఉన్నప్పటికీ, ఆ దేశ ప్రజలు కూడా విమానయానం ఎక్కువగానే చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే.. విదేశాలకు వెళ్లేవారి సంఖ్య పెరిగినంత మాత్రాన దేశంలో అసమానతలు తగ్గి, ఆదాయ పంపిణీ మెరుగైనట్టు కాదు. గృహ సర్వేల ఆధారంగా అసమానతలను పలు సర్వే సంస్థలు అంచనా వేస్తాయి. అయితే, ఇవన్నీ స్వీయ ప్రకటిత ఆదాయాలపై ఆధారపడి చేసిన సర్వేలే. విదేశాల నుంచి లభించే ఆదాయాలు లేదా నల్లధనం ఈ నివేదికలకు చిక్కవు. అందుకే, నివేదికల్లో పేర్కొన్న దానికంటే మరింత ఎక్కువగా వాస్తవ అసమానత ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ, ఈడీల చేతికి చిక్కకుండా ఉండేందుకు ధనవంతులు నల్లధనాన్ని ఎక్కువగా విదేశాల్లో దాచిపెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. షెల్ కంపెనీలు, అనామక ట్రస్టుల ద్వారా నిధులు మళ్లిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి తప్పించుకుంటున్నారు. విదేశాల్లో నల్లధనం దాచిన చాలామంది భారతీయుల వివరాలను 2013లో పనామా పేపర్స్ బహిర్గతం చేశాయి. వాషింగ్టన్ డీసీకి చెందిన గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటిగ్రిటీ (జీఎఫ్ఐ) నివేదిక ప్రకారం.. 1948-2008 మధ్యకాలంలో 213.2 బిలియన్ డాలర్ల నల్లధనం మన దేశం నుంచి తరలిపోయింది. అయితే, సరైన ఆధారాలు లేకపోవడం, అంతర్జాతీయంగా ఉండే సంక్లిష్టతల కారణంగా వారిపై చర్యలు తీసుకోవడానికి వీల్లేకుండాపోయింది. సాధారణంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందితే.. అది పన్నులు, ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలి. ఉదాహరణకు వ్యాపారాలు వృద్ధి చెంది కంపెనీలకు ఎక్కువ లాభాలు వస్తే.. కార్పొరేట్ పన్ను పెరుగుతుంది. ఉపాధి పెరగడం ద్వారా ఆదాయ పన్ను పెరుగుతుంది. ప్రజలు ఎక్కువగా ఖర్చు చేయడం మూలంగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతాయి. కానీ, వేగవంతమైన ఈ వృద్ధి సంఘటిత రంగంలో ఉద్యోగాలను సృష్టించడం లేదు. అందువల్ల ఎక్కువమంది అసంఘటిత రంగంలో పని చేస్తూ పొట్ట పోసుకోవాల్సి వస్తున్నది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినప్పటికీ ప్రజల ఆదాయం మాత్రం మందగిస్తున్నది. అంతేకాదు, తత్ఫలితంగా జీడీపీ కూడా తగ్గుముఖం పడుతున్నది. అందరి భారం తామే ఎందుకు మోయాలనే ఉద్దేశంతో చాలామంది పన్నులను ఎగవేసేందుకు దారులు వెతుకుతున్నారు. సంపద, ఆదాయ పంపిణీలో తీవ్రమైన అసమానతలు ఎక్కువగా ఉన్న దేశాల్లో ప్రజాస్వామ్యం వెనుకబాటుతనానికి గురయ్యే ప్రమాదం పొంచి ఉంటుంది. 2014లో దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచీ పెరుగుతున్న ఆదాయ అసమానతలు, ప్రజాస్వామ్య వెనుకబాటుతనానికి మధ్య స్పష్టమైన సంబంధం ఉంది. ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, సబ్సిడీలు ప్రజల మధ్య ఉన్న ఆదాయ అసమానతలను తగ్గించడంలో విఫలమయ్యాయనే చెప్పాలి. అంతేకాదు, ఇవి ఇటీవలి పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి మద్దతును కూడగట్టడంలోనూ విఫలమయ్యాయి. అందుకే బీజేపీ సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఆదాయ అసమానతలు లేని, సంపద పంపిణీ అందరికీ సమానంగా జరిగే ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వాలు దృష్టిసారించాల్సిన అవసరమున్నది.

# గల్లా బుడ్డి కిరికిరి..










చెయ్యి పార్టీ అమాత్యుడొకరు ముఖ్య నేత మీద మస్తు గుస్సా అయ్యిండట. 'చెల్ ఈ మాత్రం దానికి నాకీ కొలువే వద్దు పో..!' అని గరం గరం అయిపోయిండట. ఇప్పుడు అందరూ గీ ముచ్చట మీదనే గుసగుసలు పెడుతున్నరు. మధువు అమాత్యుడు అంటే ఎంత ఆమ్దాని ఉండాలే. కానీ, సారుకు రూపాయి కూడా రానియ్యకుండ బుడ్డ పైస కాడ.. పెద్ద పైస కాడ 'ముఖ్య' నేతే ముందుబడి ఎక్సైజ్ చేస్తున్నడట. వచ్చిన రొక్కం వచ్చినట్టే గల్ల గురిగిల వేసుకొని పోతుంటే.. అమాత్యునికి కోపం వచ్చి నేరుగా ముఖ్య నేత దగ్గరకే పోయి నిలదీసిండట. 'దుడ్లన్ని మీరే దిగమింగితే నా గతేంగాను' అని కొట్లాట పెట్టిండట. దెబ్బకు ముఖ్య నేత దిగొచ్చి 'అన్నా.. నువ్వు జరంత కాక మీదున్నవు. ముందుగైతే మనోళ్లు గా దేశం పోతుండ్రు. నువ్వు కూడా పోయి సల్లబడి రాపో.. తిరిగొచ్చే సరికి లెక్కజేసి నియ్యి నీకిత్తా' అని బుజ్జగించి గాలిమోటరు ఎక్కించిండని జనం అనుకుంటున్నరు.

### అల్లుడు.. గిల్లుడు

ఇప్పటి దాక నలుగురు అన్నదమ్ములే పేరు మోసిండ్రు కదా..! ఇగ ఇప్పుడు అల్లుడు కూడా తయారైండు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలని సామెత ఉండనే ఉన్నదిగా. మామ వెలుగు మీదున్నప్పుడే అధికారం చేయాలని అనుకున్నడో ఏమో! భీమారం బ్యాచ్‌ను దింపిండు. చేప పిల్లలను గిల్లే యవ్వారం మీద కన్నేసిండు. అల్లుడు కన్ను గీటితేనే కాంట్రాక్టు ముందుకు సాగేది. 'చెరువెండి పోతుంది గా కంటిసైగ ఏదో చెయ్యి బాబు' అని మత్స్య శాఖ అధికారులు ప్రాధేయ పడంగ.. పడంగ కాంట్రాక్టులు ఓకే చేసిండట. జూలై, ఆగస్టు మాసాల్లో చెరువుల వదలాల్సిన చేప పిల్లలను ఇప్పుడు వదిలితే ఎట్ల ఎదుగుతయని మత్స్యకార కుటుంబాలు గోల పెడుతున్నాయి.


### ఏనుగును తరిమేయండి..!

'అధ్యక్షా..!' అని పిలిపించుకున్న పెద్దాయనకు ఈ మధ్య ఎటుపోయినా.. ఏనుగే అడ్డం వస్తుందట. సమీక్షలకో.. సమావేశాలకో వెళ్లి 'ఇక మొదలుపెట్టండి' అని ఆర్డర్ వేస్తే.. ఏనుగు రావాలె సార్ అని అధికారులు అంటున్నరట. అరే.. ఈ వాడకు నేనే పెద్ద రెడ్డిని, పిల్ల ఏనుగుతో ఏముంది. 'పని కానివ్వండి' అని హూంకరించినా.. అధికారులు తలలు అడ్డంగా ఊపుతున్నరట. కటకటా ఈ అవమానభారం ఇక మోయలేను అనుకుంటూ.. పట్నంబోయి పిల్ల ఏనుగును తరిమికొట్టి తనకు పట్టాభిషేకం చేయాలని చీఫ్ నేతకు విన్నవించుకుంటే.. చీఫ్ నేత చెవులు ఊపిండట గానీ, చేతలు మాత్రం ఇప్పటి వరకు లేవు. కారు గుర్తు మీద గెలిచిన ఆ పెద్దాయన సారుకు చెయ్యిచ్చి పార్టీ ఫిరాయించిండు! అక్కడ అప్పటికే నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న నేత అడుగడుగునా అడ్డం పడుతున్నడు. ఆయన్ను తప్పించాలని ఎంత మొరపెట్టుకున్నా కాంగ్రెస్ పెద్దలు పట్టించుకోవటం లేదట. సారు పక్కన కారు మీదుండంగ తన వైభవం ఎట్లుండే.. ఇప్పుడట్లైపోతినని తలుచుకొని పెద్దాయన తెగ బాధ పడుతున్నడట.

### ఉత్త పుణ్యానికి పోతే..

మహాభారతంలో పైలుడి శిష్యుడు ఉదంకుడు కథ తెలుసు కదా..! సేమ్ టు సేమ్ ఉత్త పుణ్యానికి పోతే పాపం ఎదురైందట. ముఖ్య నేత ఊ.. అంటే సూట్‌కేసు పట్టుకొని ఢిల్లీకి ఉరుకుతున్నడు కదా..! ఆయన ఇన్నిసార్లు పోంగ నేనెందుకు పోవద్దు అనుకున్నాడో కీలక నేత. ముఖ్య కూటం మీద ఆయనకు కూడా ఎప్పటి నుంచో కన్నుంది. వద్ల పైసలు జమ చేసుకొని రెండు సూట్‌కేసుల నిండా సర్దుకొని ఢిల్లీ పోయిండట. అధిష్ఠానానికి కబురు పెడితే.. ఫలానా ఆయనకు ఇవ్వమని చెప్పారట. సూట్‌కేసులు అందుకున్న ఢిల్లీ పెద్దాయన హైదరాబాద్‌కు ఫోన్ చేసి 'మీ వోడు మాకు సూట్‌కేసులు ఇచ్చిండు. నీ సీటుకు ఎసరు పెట్టేటట్టున్నడు. జర చూసుకో' అని చెప్పిండట. ఇంకేముంది. ముఖ్య నేత ఇంటెలిజెన్స్‌ను ఎగేసి, సగేసి చిట్టా అంత తీయించి దగ్గర పెట్టుకున్నడు. తీరా హైదరాబాద్ వచ్చాక విషయం తెలిసిన కీలక నాయకుడు ఉత్త పుణ్యానికి పోతే పాపం ఎదురైందని తల పట్టుకున్నాడని గాంధీభవన్ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

# పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్ భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర



ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. పర్యాటకులకు ఐఆర్‌సీటీసీ గుడ్‌న్యూస్..! భారత్ గౌరవ్ రైలులో తొమ్మిదిరోజుల కార్తీకమాసం స్పెషల్ దివ్యదక్షిణ యాత్ర..!ఈ ఏడాది అక్టోబర్ 23వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభంకానున్నది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో పలు ఆలయాలను దర్శించుకోవాలని పలువురు భావిస్తుంటారు. ముఖ్యంగా శివాలయాలను దర్శించుకోవాలనుకుంటున్నారు. పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలనుకుటున్న వారికి ఐఆర్‌సీటీసీ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. దివ్యదక్షిణ యాత్ర విత్ జ్యోతిర్లింగ యాత్ర పేరుతో స్పెషల్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలో ప్రయాణం నవంబర్ 6న ప్రారంభం కానున్నది. టూర్ ప్యాకేజీలో తొమ్మిదిరోజులు, ఎనిమిది రాత్రుల పాటు పర్యటన కొనసాగుతున్నది. ప్యాకేజీలో తిరువణ్ణామలైలోని అరుణాచలం, రామేశ్వరంలోని రామేశ్వరస్వామి, మధురైలో మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారిలో రాక్ మెమోరియల్, కుమారి అమ్మన్ ఆలయం, త్రివేండ్రంలో అనంతపద్మనాభ స్వామి ఆలయం, తిరుచ్చిలో రంగనాథస్వామి, తంజావూరులోని బృహదీశ్వర ఆలయాలను సందర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నది. ఈ టూర్ ప్యాకేజీలో పర్యటన హైదరాబాద్ నుంచి ప్రారంభమవుతుంది. భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మదిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగులో, కావలి, నెల్లూరు, గూడురు, రేణిగుంట స్టేషన్లలోనూ రైలు ఆగుతుంది. ఇక పర్యటన భారత్ గౌరవ్ టూరిజం రైలులో కొనసాగుతుంది.

### పర్యటన కొనసాగేదిలా..

కార్తీక మాసం ప్రత్యేక దివ్య దక్షిణ్ యాత్ర తొలిరోజు నవంబర్ 6న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు పర్యాణికులు భారత్ గౌరవ్ రైలులో మొదలవుతుంది. మధ్యాహ్నం ఒంటిగంటకు బోనగిరికి చేరుతుంది. రోజురోజు వేకువ జామున 1.20గంటలకు కావలి రైల్వేస్టేషన్‌కు రైలు వెళ్తుంది. ఉదయం 7.30 గంటలకు తిరువణ్ణామలై చేరుతుంది. ఆ తర్వాత హొటల్‌కు చేరుకొని దర్శనాలు పూర్తి చేసుకుంటారు. రాత్రి 10గంటలకు స్టేషన్‌కు చేరుకొని రామేశ్వరానికి ప్రయాణమవుతారు. మూడోరోజు ఉదయం 6.30 గంటలకు కుడాల్‌నగర్ స్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా రామేశ్వరం చేరుకుంటారు. రామేశ్వర స్వామి దర్శనంతో పాటు ఇతర పర్యాటక ప్రాంతాలకు వీక్షించేందుకు వెళ్తారు. రాత్రి రామేశ్వరంలోనే బస ఉంటుంది. నాలుగో బస్సు ద్వారా మధురైకి బయలుదేరుతారు. అక్కడ మీనాక్షి అమ్మవారి ఆలయంలో దర్శనాలు చేసుకుంటారు. సాయంత్రం వరకు షాపింగ్ చేసుకోవచ్చు. రాత్రి 11.30గంటలకు కన్యాకుమారికి వెళ్లేందుకు కుడాల్‌నగర్ రైల్వేస్టేషన్‌కు వెళ్తారు. ఐదోరోజు కన్యాకుమారి చేరుకొని హొటల్‌కు వెళ్తారు. ఆ తర్వాత రాక్ మెమోరియల్, గాంధీ మండపం, సన్‌సెట్ పాయింట్‌ని సందర్శిస్తారు. రాత్రికి కన్యాకుమారిలోనే బస ఉంటుంది. ఆరో రోజు కన్యాకుమారి నుంచి కొచ్వెల్లి చేరుకొని త్రివేండ్రం చేరుకొని అనంత పద్మనాభ స్వామి దర్శనానికి వెళ్తారు. ఆ తర్వాత కొచ్వెల్లికి చేరుకొని తిరుచిరాపల్లికి వెళ్తారు. ఏడో రోజు శ్రీరంగం చేరుకొని ఆలయానికి వెళ్తారు. లంచ్ చేసుకొని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తంజావూరుకి వెళ్తారు. అక్కడ బృహదీశ్వర ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. ఎనిమిదో రోజు ఉదయం 8 గంటలకు రేణికుంట చేరుతారు. తొమ్మిదో రోజు వేకువ జామున 2.30గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది.

### మూడు కేటగిరిలు.. ప్యాకేజీ ధరలు ఇవే..

ఈ కార్తీక మాసం స్పెషల్ టూర్ ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందిస్తున్నది. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయి. స్లీపర్ కేటగిరికి రూ.14,250, థర్డ్ ఏసీకి రూ.21,900, సెకండ్ ఏసీకి రూ.28,450 చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్, హొటల్‌లో బస, బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే మార్నింగ్ టీ, బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ కవర్ అవుతాయి. ఇక పర్యాటకులందరికీ ఇన్సురెన్స్ ఉంటుంది. స్లీపర్ కేటగిరిలోని పర్యాటకులకు నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. అలాగే, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం ఉంటుంది. థర్డ్ ఏసీలోని వారికి ఏసీ గదుల్లో వసతి, నాన్ ఏసీ వాహనాల్లో ప్రయాణం కల్పిస్తారు. కంఫర్ట్ కేటగిరిలోని అందరికీ ఏసీ గదుల్లో వసతి, ఏసీ వాహనంలో ప్రయాణం కల్పిస్తారు. ప్యాకేజీలో బుక్ చేసుకునేందుకు %ఱతీష్ష్‌శీబతీఱం.ఎశీఎ% వెబ్‌సైట్‌లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది. లేకపోతే సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలోని రైల్వేస్టేషన్లలోని కార్యాలయాల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com